# చెన్నై త్యాగరాజ నగర్‌లో కొలువైన శ్రీనివాసుడు! చెన్నగ వేంకట నారాయణ రోడ్‌లో చెలువొందుచున్నాడు!

**తిరుమల శ్రీనివాసుణ్ణీ!**
**తిరుచానూర్ పద్మావతీ అమ్మనూ,**
**శ్రీరంగం రంగనాథుణ్ణీ**
**ఏకక్షేత్రంలోనే సందర్శించవచ్చు!**
**ముక్కోటి దేవతలూ ఏకమైనారూ!**
**చక్కని శ్రీనివాసుణ్ణీ దర్శించుకున్నారు!!**

**108** వైష్ణవ క్షేత్రాలున్నాయ్! నూటెనిమిది వైష్ణవ క్షేత్రాలందునూ, విశ్వప్రసిద్ధికొన్నవాడు వేంకటేశ్వరుడు. విశ్వవేలుపూ ఆయనే! విశ్వ ప్రదాతా ఆయనే! వరదహస్తుడూ ఆయనే!

పాపాలను చూడడు! సందర్శించే భక్తుల పాపాలను ప్రక్షాళనం చేస్తాడు. ఆయన ఆలయాలెన్నో ప్రదేశాల్లో ఉన్నాయ్.

కానీ తిరుమలకు దీటైన క్షేత్రం వేంకట నారాయణరోడ్ క్షేత్రం. తిరుమలే అనుకోవాలి. ఈ మాటను దశాబ్దం క్రితం అనుకున్నాను. స్థానిక పాలక మండలి కొన్నేళ్ళుగా అవిరళ కృషి చేసింది.

తిరుమల శ్రీనివాసునిలా త్యాగరాజ నగర శ్రీనివాసుడు కొలువొందుతున్నాడు. కోరిన కోరికలు తీరుస్తున్నాడు. ఏడుకొండల వానిలా





నిలువెత్తునున్నాడు. హృదయమందు అలిమేలు మంగ ఉన్నది. ప్రక్కనూ ఉన్నది. తిరుమల శ్రీనివాసునిలా నవమోహన విగ్రహం, ఆభరణ సౌందర్యం– అచ్చంగా అన్నీ శ్రీనివాసుడే. నివేదనలూ అలానే జరుగుతున్నాయి. నిత్యోత్సవ, పక్షోత్సవ మాసోత్సవాలను మానసం పండేలా చేస్తున్నారు. శనివారములు వచ్చినా, పర్వములు వచ్చినా కిలోమీటర్ క్యూలు ఉంటాయ్. ఆయన కభిముఖంగా రెండు హుండీలు ఉన్నాయ్. రూపాయి నోట్లు, కనక రజిత కానుకలతో నిండుతూ ఉంటాయ్. ప్రక్కహాలులో నిత్యమూ సాంస్కృతిక కార్యక్రమాలూ, పురాణ ప్రవచనాలుంటాయ్. తిరుమల వలెనే పాలకమండలి ఉన్నది. అధ్యక్షులూ, సభ్యులూ అందరూ అంకిత భక్తులే! పాలకమండల అధ్యక్షునిగా ఆనంద కుమార్‌రెడ్డి, ఎ.ఇ.వో ప్రతాపరెడ్డి, పాలక సభ్యులు పి.వి. కృష్ణారావు, నారాయణగుప్తా వంటి వారెందరో! అధికార వర్గం అకుంఠితంగా భక్తజనసేవ చేయడాన్ని భగవంతుడు కళ్ళారా చూస్తూ ఆనందించే విధంగా ఉన్నందువల్లనేమో – ఈ శ్రీనివాస మందిరాన్ని ఆనంద నిలయంగా పేర్కొనవచ్చు.

తిరుమల వెళ్లాలనుకునే వారు త్యాగరాజ నగర వేంకట రమణుని దర్శించి పునీతులవండి. కోరికలు సఫలీకృతమవుతాయ్.



**చెన్నయ్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సమాచార కేంద్రం శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహం యేర్పడినప్పుడే, ఇది రెండవ తిరుమలగా విఖ్యాతి పొందుతుందని అప్పటి అధికారి మాధవరావుకు చెప్పాను. ఆయన ఈ మందిర హాలును బ్రహ్మాండ రూపురేఖలతో దిద్దారు. ఆనందకుమారరెడ్డి అధ్యక్షులైనప్పట్నుంచీ, కృష్ణారావు సమర్థులైన సభ్యుల సేవలు అమలవుతున్నాయ్. హుండీలు అమర్చి, తిరుమలకు దీటైన క్షేత్రంగా తీర్చిదిద్దారు. క్షేత్రాభివృద్ధిని ప్రశంసించేవారికన్నా, పాలక సభ్యుల మవుదామనుకునేవారు లెఖ్ఖలకు మించి పోటీగా ఉన్నారు. పాతవారిని ఆనందకుమారరెడ్డి, సభ్యులను కొంతకాలం కొనసాగిస్తే తిరుమల కన్నా పెద్ద కేంద్రమవుతుంది. రెండవ తిరుమలగా విఖ్యాతమవుతుంది.**